www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 6 సెప్టెంబర్ 2023
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

రామకృష్ణ సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

రాధాకృష్ణను సన్మానిస్తున్న జెసి

రక్షణ శాస్త్ర సాంకేతిక, పరిశోధన అభివద్ధి రంగంలో విశిష్ట శాస్త్రవేత్తగా, డిఆర్‌డిఒ లో అత్యుత్తమ ల్యాబ్ ఎల్‌ఆర్‌డిఇ డైరెక్టర్‌గా ఉద్యోగ విరమణ చేసిన పరమట రాధాకృష్ణ సేవలు ప్రశంసనీయమని జెసిఎస్.నుపూర్ అజయ్ అన్నారు. చింతలపూడి జెడ్‌పిఉన్నత పాఠశాలలో మంగళవారం అభినందన సభను నిర్వహించారు. ముఖ్య అతిథిగా జెసి పాల్గొని రాధాకష్ణను సన్మానించారు. రాధాకృష్ణకు గ్రామస్తులు, అంబేద్కర్ యువజన సేవ సంఘం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు సమనస సర్పంచ్ శ్యామ్ కుమార్, వన్నె చింతలపూడి సర్పంచ్ నక్క రాజారత్న నాగవాణి, తహశీల్దార్ శ్రీ పల్లవి, ఎంపిటిసి సభ్యులు రాధాకృష్ణకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

విఒఎలకు జీతాలు చెల్లించాలి

- పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐవి డిమాండ్
- సమస్యల పరిష్కారానికి సిఐటియు ఆధ్వర్యంలో విఒఎల నిరసన

విఒఎల నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఐవి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

విఒఎలకు బకాయి జీతాలు లేకుండా నెల నెలా వీరికి జీతాలు ఇచ్చేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించాలని జిల్లా ముమ్మిడివరం పీడీ కార్యాలయం ఆఫీస్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో విఒఎలు చేరుకుని మంగళవారం నిరసన తెలియజేశారు. విఒఎ సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా వెలుగు పీడీ ఆఫీస్ వద్ద ధర్నా చేపట్టాలని పిలుపుమేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి, గుదే దుర్గాప్రసాద్ నాయకత్వం వహించారు. ముఖ్యఅతిథిగా పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు పాల్గొని విఒఎల సమస్యలపై మాట్లాడుతూ వీరందరికీ పాతవి 8 నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడం కొత్తగా 3 నెలల నుంచి వేతనాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఏ రంగంలో లేని విధంగా మూడు సంవత్సరాల కాల పరిమితి పెట్టి విధుల నుంచి తొలగించడం, రాజకీయ వేధింపులకు గురి చేయడం తగదు అన్నారు. ప్రభుత్వం పనులు చేసినప్పుడు వీరికి సౌకర్యంగా మొబైల్ ఫోన్ ఇవ్వకుండా పని చేయమంటే ఏ విధంగా పనిచేయగలరన్నారు. ఒకపక్క నిత్యావస్తువుల విపరీతంగా పెరిగి పోతుంటే రూ.8వేలతో ఏ విధంగా బతుకుతారు అని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి, గుదే దుర్గాప్రసాద్ మాట్లాడారు ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు ఎ.జ్యోతి, కార్య దర్శి పి.వెంకటలక్ష్మి, పి.సంతోషి, సత్య వేణి, తులసి,చిన్నామణి, మహాలక్ష్మి, కె.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలపై సిపిఎం నిరసన

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద సిపిఎం నాయకుల ధర్నా

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై సిపిఎం ఆధ్వర్యంలో సమరభేరి కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిరుద్యోగం, విద్యుత్ ఛార్జీలు, అధిక ధరలు తగ్గించాలని నినాదాలు చేశారు. సిపిఎం సభ్యులు ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన కార్య క్రమం లో ఆ పార్టీ జిల్లానాయకులు నూకల బలరాం మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో, ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. అధిక ధరలను అదుపు చేయాలని, కరెంట్ చార్జీలు తగ్గించాలని, ఉద్యోగాలుకల్పించాలని, ప్రధాని మోడీ 2014 ఎన్నికల సందర్భంగా ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తాననిహామీ ఇచ్చి గద్దెనెక్కారు కానీ ఆచరణలో కనీసం రెండు లక్షల ఉద్యోగాలు కూడా కల్పించలేకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. విద్యుత్ ఛార్జీలు, ట్రూ అప్ ఛార్జీలు, సర్ ఛార్జీలు, ఫిక్స్ ఛార్జీలు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ మొదలగు పేర్లతో రెట్టింపు భారాన్ని ప్రజలపై రుద్దారనీ ఈ ఒక్క సంవత్సరమే దాదాపు రూ.4వేలకోట్లకు పైగా ప్రజల నుంచి చార్జీల రూపంలో వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆర్‌డిఒ సింధుకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సతీష్, నాగరాజు, శ్రీను, షారుక్, ప్రసాదు, నాని, దొరబాబు, సత్యనారాయణ కార్యకర్తలుపాల్గొన్నారు.

సామాజిక న్యాయం జగనన్నతోనే సాధ్యం

ప్రజాశక్తి-కొత్తపేట

ప్రమాణస్వీకారం చేస్తున్న 'కొత్తపేట నూతన ఎఎంసి, పాల్గొన్న ప్రముఖులు

రాజకీయాల్లో సామాజిక న్యాయం ఒక్క జగనన్నతోనే సాధ్యం అని వ్యవసాయ, మార్కెటింగ్ మరియు సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధనరెడ్డి అన్నారు మంగళవారం స్థానిక శ్రీకరి శుభకరి ఫంక్షన్ హాల్ నందు కొత్తపేట ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి అధ్యక్షతన జరిగిన కొత్తపేట నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారానికి ముఖ్య అతిథులుగా మంత్రి కాకాని గోవర్ధనరెడ్డి, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, అమలాపురం ఎంపీ చింతా అనురాధ, శాసనమండలి సభ్యులు పండుల రవీంద్రబాబు, బొమ్మి ఇజ్రాయెల్ తదితరులు పాల్గొన్నారు. కొత్తపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా రెడ్డి రవిదేవి చంటి, వైస్ చైర్మన్ మరియు డైరెక్టర్లుగా ముదునూరి రామకష్ణం రాజు, పమ్మి సింహాచలం, పితాని వెంకటేశ్వరరావు, సాకా జానకి రామరాజు, వానపల్లి త్రిమూర్తులు, సత్తి సూర్రెడ్డి, ఉర్రింకలశ్రీనివాస్, ముసునూరి వెంకటేశ్వరరావు, కళ్ళకూరి అన్నపూర్ణ వెంకతరత్నకుమార్, కడలి సుజాత శ్రీనివాస్, పింద్రాల సత్య వెంకన్న, అవిశెట్టి రామలక్ష్మి వరప్రసాద్, మల్లేశ్వరపు వెంకట లక్ష్మీ పరమేష్, కరుటూరి నాగమణి సత్యనారాయణ, షేక్ గౌషియా బేగం అబ్దుల్ కరీమ్‌ల ప్రమాణస్వీకారం చేశారు. ముందుగా డా. సర్వేపల్లి రాధాకష్ణ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి 'ఎస్‌ఎఫ్‌ఐ' డిమాండ్

రెండోరోజుకు 'సంగ్రామ సైకిల్ యాత్ర'

ప్రజాశక్తి-అమలాపురం

వడ్డీగూడెం బాలికల వసతి గృహంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్‌ఎఫ్‌ఐ) డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటీ అధ్వర్యంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికై విద్యార్థి సంగ్రామ సైకిల్ యాత్ర రెండవ రోజు మంగళవారం అమలాపురం లో కొనసాగింది. ఈ యాత్ర లొ భాగంగా ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు పలు ప్రభుత్వ పాఠశాలలను, జూనియర్ కళాశాలలు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు సంబంధించి పలు సమస్యలు వెలుగు చూడటం జరిగిందనీ పలు ఓకేషనల్ కళాశాలలో విద్యార్థులకు సరిపడా వాష్ రూమ్స్ లేవని అలాగే లాబ్స్ లేవని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే విద్యార్థులకు సరిపడా వాష్ రూమ్స్ లాబ్స్ ఏర్పాటు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ డిమాండ్ చేశారు. అలాగే వడ్డీగుడెం బాలికల వసతి గృహంలో ఉన్న ప్రధాన సమస్య తాగునీరు, సిసి కెమెరాలు పనిచేయకపోవడం పై తక్షణమే పరిష్కరించారని హాస్టల్‌లో ప్రతి సమస్య పరిష్కరించాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు కోరారు. ఈ సంగ్రామ సైకిల్ యాత్ర లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కన్వీనర్ మదన్ కో కన్వీనరలు ప్రణీత్, సాయి , శంకర్ కమిటీ సభ్యులు సందీప్ యువ, సంజన, కుసుమ శ్రీ, ప్రవీణ్, తేజ తదితరులు పాల్గొన్నారు.

'యువగళం' విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో ఈనెల 10న టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ నిర్వహించే యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని మాజీ ఎంఎల్‌ఎ, అమలాపురం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ అయితాబత్తుల ఆనందరావు పిలుపునిచ్చారు. గొల్లవిల్లిలో టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ అధ్యక్షతన మంగళవారం టిడిపి మండల సమావేశం నిర్వహించారు. యువగళం పాదయాత్రకు అధిక సంఖ్యలో ప్రజలు తరలి వచ్చేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కషిచేసి పార్టీ బలాన్ని చాటి చెప్పాలని ఆనందరావు సూచించారు. సమావేశంలో మాజీ జెడ్పిటిసి దేశంశెట్టి లక్ష్మీనారాయణ,ఎార్టీ నాయకులు గుత్తుల నాగేశ్వరరావు, లంకే భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

వేడుకలు పాల్గొన్న విద్యార్థులు

'శ్రీ చైతన్య'లో కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామం లో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు మంగళవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగానిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గ్రంధి లీలా వంశీ కృష్ణ మాట్లాడుతూ అంధకారమనే అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని ప్రసాదించే వారే గురువులని కొనియాడారు. అటువంటి గురువులను పూజించటం మనందరి కర్తవ్యం అని అన్నారు. రీజనల్ ఇంఛార్జ్ నరేష్ మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్ది వారికి బంగారు భవిష్యత్తును ఏర్పరిచేది గురువులేనని అన్నారు. గురువులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు. అనంతరం స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన కృష్ణాష్టమి వేడుకలను ఉట్టి కొట్టే సన్నివేశాలను విద్యార్థులు వేషధారణలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీన్ రామ్మూర్తి, ప్రైమరీ ఇంచార్జ్ నీలిమ, ఏవో గణేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

కలెక్టర్ హిమాన్షుశుక్లా, ఎంఎల్‌సి ఐవి నుంచి పురస్కారాలు అందుకుంటున్న కె.వీరరాఘవరావు

వి.సురేష్‌బాబు

జి.భాస్కర్‌రెడ్డి

జి.స్వామి ప్రసాద్

జిల్లాలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి పురస్కారాలు అందజేశారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

అమలాపురం ముమ్మిడివరం ఎయిమ్స్ ఇంజనీరింగ్ కాలేజీ సమావేశ మందిరంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐవి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 34 మంది అవార్డులు అందించి సత్కరించారు. **రామచంద్రపురం** సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల్ కృష్ణ ఘనంగా నివాళులర్పించారు. రామచంద్రపురం లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో మంత్రి మాట్లాడుతూ ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ హై స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఛైర్మన్ గాదం శెట్టి శ్రీదేవి, వార్డె వు సాయి ప్రసాద్, ఎంపిపి అంబటి భవాని తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గ బిసి సేన ఆధ్వర్యంలో ఉపాధ్యాయదినోత్సవం ద్రాక్షారామలో ఘనంగానిర్వహించారు. ద్రాక్షారామ మసీద్ సెంటర్‌లో ఉన్న సావిత్రీ బాయిపూలే,మహాత్మా జ్యోతీరావు పూలే విగ్రహాలకు యాట్ల నాగేశ్వరరావు, ఆయన భార్య మాజీ ఎంపిటిసి యాట్ల రోజారాణి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. **మామిడికుదురు** గోగన్న మఠం యూపీ పాఠశాల ఉపాధ్యాయులు రామాయణం శ్రీరామ చల్లమ్మ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రశంసా పత్రాన్ని కలెక్టర్ ఆమెకు అందజేశారు. పురస్కార గ్రహీతను ఎంఎల్‌ఎసి ఇళ్ల వెంకటేశ్వరరావు, గోగన్నమఠం ఉపాధ్యాయ బృందం, ఎంపిపి కుసుమ వనజ కుమారి శ్రీధర్ తదితరులు అభినందించారు. మామిడికుదురు మెయిన్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం కొమ్ముల వీర రాఘవరావుకు జిల్లా కలెక్టర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రశంస పత్రాన్ని కలెక్టర్ అందజేశారు. ఎంపిడిఒ కె.వెంకటేశ్వరరావు, పరిపాలన అధికారి కారుపల్లి వెంకటేశ్వరరావు, ఎంఇఒ-1 లక్ష్మీనారాయణ, ఎంఇఒ- 2 ఎం.వెంకన్నబాబు తదితరులు అభినందించారు. **ఐ.పోలవరం** హైస్కూల్ హెచ్‌ఎం వీధి సురేష్ బాబుకు జిల్లా కలెక్టర్ జిల్లా ఉత్తమ అవార్డు ప్రశంసాపత్రం అందు కున్నారు. ఎస్‌టియు జిల్లా అభయ్ కో కన్వీనర్ యు.వీర వెంకట్రావు, యుటిఫ్ మండల మహిళా అధ్యక్షురాలు వి.విజయ లక్ష్మి, కొమ్మన జనార్ధనరావు తదితరులు సరేష్‌బాబును అభినందించారు. **ఆలమూరు** మండలంలోని మడికి శివారు చిలకలపాడు ప్రాథమిక పాఠశాల్లో పిఎస్ హెచ్‌ఎంగా పనిచేస్తున్న జి.భాస్కర్ రెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు తదితరుల చేతుల మీదుగా అందుకున్నారు. ఆయనను పలువురు అభినందించారు. గురుపూజోత్సవం సందర్భంగా సర్పంచ్ తమ్మన శ్రీనివాసు చెముడులంక ఎస్టిఎస్‌ఎన్‌ఎం ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం శివరాం కుమార్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జివిస్ చక్రవర్తి, దొండపాటి చంటి, దొండపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **మండపేట** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ద్వారపూడి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో సైన్స్ ఉపాధ్యాయుడు పనిచేస్తున్న గండి స్వామి ప్రసాద్ ఎంపికయ్యారు. ఆయన జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్లా, డిఇఒ కమలకుమారి, ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వర రావు, జిల్లా ఉప విద్యా శాఖాధికారి పి.శాలెం రాజు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు డా.చల్లారవికుమార్, జెవివి జిల్లా అధ్యక్షులు డా.ఈ.ఆర్.సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు కెవివి.సత్యనారాయణ, జె.సత్యనారాయణ, చెకుముకి జిల్లా కన్వీనర్ ఎన్.అబ్బులు, ఎంఇఒ ఎన్.రామచంద్రరావు, యుటిఎఫ్ మండలశాఖ అధ్యక్షులు ఎం.త్రినాథరావు, కార్యదర్శి తాడి శ్రీనివాస తదితరులు అవార్డు గ్రహీతకు అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులే సమాజానికి మార్గదర్శకులని సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం అన్నారు. ఏడిద గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్, బూరిగ, వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ద్రాక్షారామలో పూలేవిగ్రహాలకు పూలమాలలు వేస్తున్నదృశ్యం

ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేత

ఏడిద జెడ్‌పి ఉన్న త పాఠశాల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న 31 మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పంచాయతీ వార్డు మెంబర్ పైడిమల్ల పెద్దబ్బు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముంగర వెంకట్రాజు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ తాతపూడి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. మండపేట ఎంపిపికార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి ఐదం రాజు ఆధ్వర్యంలో సర్వేపల్లి చిత్రపటానికి డిజిఎఒ కృష్ణకుమారి, తహశీల్దార్ టిఆర్. రాజేశ్వరరావు తదితరులు తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. **కొత్తపేట** స్థానిక క్రాంతి భారతి ఇంగ్లిష్ మీడియం స్కూల్ నందు గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరెస్పాండెంట్‌తోట సత్యవాణి. జిల్లా ఆముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజ్, ఎంపిపి మార్గన గంగాధర్ రావు తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం** మండల పరిషత్ కార్యాలయములో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి టివి.సురేంద్ర రెడ్డి, ఎంఇఒలు తదితరులు పాల్గొన్నారు అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న సేవలు నిరూపమానం ప్రముఖ ఇంద్రజాలికుడు శ్యామ్ జాదూగర్ అన్నారు అని ర్యాలి గ్రామంలోని స్థానిక మ్యాజిక్ హౌస్ వద్ద భారత్ టాలెంట్ అసోసియేషన్ మరియు అనూస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు, మరియు ఆయాలను దుశ్శాలువా, సర్టిఫికెట్ల, మెమెంటులతో సత్కరించారు **ఉప్పలగుప్తం** జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు , సత్యవతి దంపతులు మండలంలోని తొమ్మిది జెడ్‌పి ఉన్నత పాఠశాలల హెచ్‌ఎం లను సంపదరావు ఇంటివద్ద సత్కరించారు. **అమలాపురం రూరల్** ఎంపిడిఒ కార్యాలయం సమావేశ మందిరంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా జెడ్‌పిటిసి సభ్యులు పందిరి శ్రీహరి రామ్ గోపాల్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వి జానకి సత్యభాను, మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు పి. ప్రభాకర్, కె.ఆర్.ఎన్.ప్రసాద్, ఆకుల బాల బసవేశ్వర రావు తదితరులను సత్కరించారు.

అమలాపురం ఎంపిడిఒ కార్యాలయంలో ఉపాధ్యాయులకు సన్మానం

కార్టూ'నిజం'



వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

వెంకటేశ్వరరావు దంపతులను సత్కరిస్తున్న సర్పంచ్ , గ్రామస్తులు

మారుమూల తీర గ్రామంలో పుట్టి ఆర్మీలో చేరి 38 ఏళ్ల పాటు దేశానికి సేవలు అందించడం అభినందనీయమని సర్పంచ్ కుంచే చిట్టి కుమారి అన్నారు ఎన్.కొత్తపల్లికి చెందిన కొంకి వెంకటేశ్వరరావు ఆర్మీ బిఎస్‌ఎఫ్ జవానుగా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆ గ్రామంలో వెంకటేశ్వరరావు, మీరాబాయి దంపతులను గ్రామస్తులు దుశ్శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొడ్డు బుజ్జి, గ్రామ పెద్దలు కుంచే చిన్ని, కొంకి రాంబాబు, మహేష్, బాలకృష్ణ, సత్యనారాయణ, నాగేంద్ర,రాజు, పెయ్యల ఏసు, కోటుం రాజు తదితరులు పాల్గొన్నారు.

120 మంది చిన్నారులకు ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

అమలాపురం మండలం గున్నేపల్లి అగ్రహారంలో మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గ్రామ సర్పంచ్ పెద్దిరెడ్డి రాము అధ్యక్షతన అమలాపురం రోహిణి హాస్పిటల్ చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ మూర్తి పిల్లలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరం నందు 120 మంది చిన్నపిల్లలు వైద్యపరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ పెద్దిరెడ్డి రాము నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి వారందరూ ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవడం పెద్దలుగా మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కేత శ్రీలక్ష్మి, అను పిండి సీతారామయ్య, పారాబత్తుల నాగభూషణం, ఏఎన్‌ఎం ఎంఎల్ హెచ్ పీ సిబ్బంది, గ్రామ పెద్దలు పెద్దిరెడ్డి రామకృష్ణ, ఆకుల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

7న ఆర్‌ఒ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ఎడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్(అమెరికా)వారు ఏర్పాటు చేసిన ఆర్‌ఒ ప్లాంట్ (ఆటోమేటిక్) వన్నె చింతలపూడి గ్రామంలో క్షత్రియ సేవ సమితి ప్రాంగణంలో ఈ నెల 7న కిమ్స్ చైర్మన్ కెవివి సత్యనారాయణ రాజు(చైతన్య రాజు) ప్రారంభిస్తారని మంగళవారం నడింపల్లి వెంకట రామరాజు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నడింపల్లి వెంకట రామరాజు

గద్దర్‌కు పలువురి నివాళి

ప్రజాశక్తి-రామచంద్రపురం

అసలు సిసలైన ప్రజాస్వానికి వాది గద్దర్ అని పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేడంగి చిట్టిబాబు అన్నారు. గద్దర్ సంస్మరణ సభ పట్టణంలోని సోమవారం రాత్రి వినయ్ దుర్గా హోటల్లో నిర్వహించారు. ముందుగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో వి. భీమా శంకర్, శ్రీను, గద్దర్ పాటలు పాడి ఉర్రూతలుఊగించారు. సభకు అధ్యక్షత భారత కార్మిక సంఘాల సమాఖ్య ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు వహించారు. ముందుగా 5 నిమిషాలు అమర వీరులకు సంతాపాన్ని పాటించారు. సిపిఐ సీనియర్ నాయకులు, డాక్టర్ చెలికాని స్టాలిన్, దళిత హక్కుల సీనియర్ న్యాయవాది గాలింకి చిట్టిబాబు, పిడిఎస్‌యు నాయకులు బి.సిద్ధూ, సిపిఐ నాయకులు పి.రాము, సిపిఎం నాయకులు బలరాం, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి వి.చిట్టిబాబు తదితరులు ప్రసంగించారు.

నేరాలు ఘోరాలు

కుక్కల దాడిలో దూడకు గాయాలు

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని పెనికేరులో మంగళవారం పాడి రైతు గొడవర్తి శ్రీనివాస్ (బలుసు శ్రీనివాస్) గ్రామ శివారు మకాంలో ఉన్న పశువులపై కుక్కలు దాడి చేసాయి. ఈ దాడిలో గేదె దూడ చెవి పూర్తిగా కుక్కలు తినేయడంతో పాటు తీవ్రంగా గాయపరిచాయి. దీనిపై వివరాలు తెలిపారు. 10 కుక్కలు గేదెలపై మూకుమ్మడి దాడి చేశాయి. పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఊరకుక్కల బెడద లేకుండా చేయాలని రైతు కోరారు.

యువకుని అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి-మండపేట

పట్టణ పోలీస్ స్టేషన్‌లో యువకుని అదృశ్యంపై మంగళవారం పోలీసులు కేసు నమోదు చేశారు. స్థానిక గాంధీనగర్‌కు చెందిన కొత్త సాయిప్రకాష్ ప్రయివేట్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల కాలంలో అప్పులు చేసి ఒత్తిడి తట్టుకోలేక ఉద్యోగం మానేసి మూడు నెలలనుండి హోటల్‌లో పనిచేస్తున్నాడు. ఈ నెల 3వ తేదీ ఉదయం పనికి వెళుతున్నాని చెప్పి ఇంటికి తిరిగి రాలేదు. బంధువులు, చుట్టుపక్కల గాలించినా అతని ఆచూకీ లభించకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలో చాగల్లు గ్రామపంచాయతీ శివారు మీనా నగరంలో మంగళవారం ఉదయం గేదెలు కడిగేందుకు చెరువులో దిగిన మెడవంపుల గండి పోశయ్య (36) చెరువులో లోతుకి వెళ్లిపోవడంతో మరణించినట్టు అతని సోదరుడు వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు ఎఎస్ఐ షేక్ హుస్సేన్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోశయ్యకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

రైలు కింద పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట రైల్వే స్టేషన్ యార్డుకు రైల్వే స్టేషన్‌కు మధ్యలో డౌన్ లైన్‌లో గుర్తు తెలియని వ్యక్తి రైలు నుండి జారిపడి గుర్తు మృతి చెందిన సంఘటన ఇది. సామర్లకోట రైల్వే పోలీసుల సమాచారం ప్రకారం ఈ నెల 3న గుర్తుతెలియని రైలు నుండి గుర్తు తెలియని వ్యక్తి జారి పడి గాయపడగా, చికిత్స నిమిత్తం 108లో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గం మధ్యలో మరణించాడు. రైల్వే ఎస్ఐ బి.లోవరాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డంక్ అండ్ డ్రైవ్‌లో ముగ్గురికి జరిమానా

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులో కాకినాడ కోర్టు న్యాయమూర్తి ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున జరిమానా విధించినట్లు సామర్లకోట సిఐ కె దుర్గా ప్రసాద్ చెప్పారు. తనిఖీల్లో పట్టుబడిన వీరిని మంగళవారంకోర్టుకు తరలించినట్లు చెప్పారు. కోర్టు ముగ్గురికీ జరిమానా విధించినట్లు సిఐ వివరించారు.

పిహెచ్‌సిలో ఆశావర్కర్లకు అవగాహనకల్పిస్తున్న శ్రీనివాస్

టీకాలపై ఆశావర్కర్లకు అవగాహన

ప్రజాశక్తి-అంబాజీపేట

ఒపివి మరియు బిసిజి టీకాలు వంద శాతం లక్ష్యాలు పూర్తి చేయాలని వైద్యాధికారి కెఎస్.శ్రీనివాస్ అన్నారు. అంబాజీపేట పిహెచ్‌సిలో మంగళవారం ఆశావర్కర్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. గంగలకుర్రుకు చెందిన పి.నాగరత్నం గర్భిణి కేసుకు వైద్యసేవలు అందిస్తూ సోమవారం పిహెచ్‌సి నందు ప్రసవం జరిగింది. ఈ సందర్భంగా ఆశా మరియు స్టాఫ్ నర్స్‌ను సిహెచ్ఒ బి.అప్పారావు అభినందిస్తూ బహుమతి అందజేశారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ ఎ. ప్రసదా, ఎఎన్ఎమ్ పావని, మాధవి, డిఇఒ రజని, పైలట్ త్రిమూర్తులు పాల్గొన్నారు.



కొత్త పింఛన్‌ను అందజేస్తున్న ఎంపీ అనురాధ

కొత్తగా మంజూరైన పింఛన్ల అందజేత

ప్రజాశక్తి-అమలాపురం

కొత్తగా మంజూరైన పింఛన్లను మంగళవారం అల్లవరం మండలం మొగళ్లమూరులోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో అమలాపురం ఎంపీ చింతా అనురాధ లబ్ధిదారులకు అందజేశారు. అల్లవరం మండలం మొగళ్లమూరు గ్రామానికి చెందిన లబ్ధిదారులకు నూతన పింఛన్లు మంజూరయ్యాయి. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల తొలగింపు ప్రక్రియ పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఓట్ల షిఫ్టింగ్, డెత్, డూప్లికేషన్ ప్రక్రియ పరిశీలన కార్యక్రమం మంగళవారం జరిగింది. మండపేట నియోజవర్గ ఓటర్ల ప్రత్యేక అధికారి, డిజిపిఒ వి.కష్ణకుమారి బిఎల్ఓ వారీగా ఈ ప్రక్రియను పరిశీలించారు. కార్యక్రమంలో తహశీల్దార్ టిఆర్. రాజేశ్వరరావు, రామచంద్రపురం డిఎల్‌పిఒ రామకష్ణారెడ్డి, మండల అభివృద్ధి అధికారి ఐదం రాజు, మండపేట పట్టణ, కపిలేశ్వరపురం, రాయవరం, మండపేట మండలాలకు చెందిన బిఎల్ఒలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సీఫుడ్ ఫెస్టివల్ 2కె రన్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సముద్రపు ఉత్పత్తుల్లో కొవ్వు పదార్థాలు తక్కువగా ఉండి ప్రోటీన్స్ అత్యధికంగా ఉంటుందని, ఫిష్ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహిస్తున్నట్లు జెసి ఎస్.తేజ్ భరత్, ఎంఎల్‌సి వంకా రవీంద్ర, ఎంఎల్ఎ జక్కంపూడి రాజా అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక ఆర్ట్స్ కళాశాల నుంచి నగరపాలక సంస్థ కార్యాలయం వరకు రాష్ట్ర మత్స్య శాఖ - భూమి ఆర్గానిక్ సంస్థ ఆధ్వర్యంలో "4వ ఆక్వా మరియు సీఫుడ్ ఫెస్టివల్ సందర్భంగా 2 కె రన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాంసాహారంలో చేపలు తీసుకోవడం వలన చక్కటి ఆరోగ్య పరిరక్షణ సాధ్యం అవుతుందని, జపాన్, కొరియా వంటి దేశాల్లో ప్రజలు ఎక్కువగా సీ ఫుడ్స్ తినడం వల్ల ఎక్కువ కాలం ఆరోగ్యంతో జీవిస్తున్నారని తెలిపారు. మన దేశంలో సముద్రపు ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం తక్కువగా ఉందన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం సముద్రపు ఉత్పత్తులను అధికంగా వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సూక్ష్మ స్థాయి పారిశ్రామిక రంగం కింద అభివద్ధి చేసేందుకు ఫిష్ ఆంధ్రా ఔట్లెట్స్, మొబైల్ వాహనాలను ప్రోత్సహించి, సబ్సిడీపై అందించడం ద్వారా ఆయా రంగాలపై ఆధారపడిన కుటుంబాలను ఆదుకునేందుకు అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. ఆక్వా రంగంలోని రైతులను ఆదుకోవాలనే లక్ష్యంతో ఆక్వా, అనుబంధ రంగాలపై ఆధారపడిన వారిని ఆర్థికంగా ప్రోత్సహించడం జరిగిందన్నారు. ప్రజల్లో అవగాహన కోసం 2 కే రన్ నిర్వహించడంతోపాటు ఈ నెల 8, 9 , 10 తేదీల్లో మంజీర ఫంక్షన్ హాల్ నందు సీ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నగరంలో మూడు రోజులు పాటు " 4వ ఆక్వా మరియు సీఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీ లో మత్స్య శాఖ అధికారులు వి. కష్ణా రావు, వివి రావు, లాల్ మహమ్మద్, పివి సత్యనారాయణ, ఆర్ వి ఎస్ ప్రసాద్, జాన్ బాషా పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణపై సమీక్ష

ప్రజాశక్తి-కాకినాడ

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణలో భాగంగా చేపడుతున్న రీవెరిఫికేషన్ ప్రక్రియపై మంగళవారం కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో చేర్పులు, తొలగింపు, వలస వెళ్లినవారు, మరణించిన అంశాలపై రీ వెరిఫికేషన్ చెపడతామన్నారు. దీనిపై రాజకీయ పార్టీ ప్రతినిధులు అవగాహన పెంపొందించుకుని స్థానిక బిఎల్ఒలను సమన్వయం చేసుకుని అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఫారం 6, ఫారం 7, ఫారం 8లకు సంబంధించిన పరిష్కారాలను ఈ నెల 25నాటికి పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. జిల్లాలో జరుగుతున్న స్పెషల్ సమ్మరీ రివిజన్ -2024 ప్రక్రియపై ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఒ కె.శ్రీధర్ రెడ్డి, జి.సాయిబాబా (టిడిపి), ఆర్.వెంకటేశ్వరరావు(వైసిపి), ఎస్.అప్పారావు(సిపిఐ), సిహెచ్.రమేష్ బాబు (బిజెపి), ఎం.రామ్ కుమార్ (ఆమ్ ఆద్మీ), ఎన్నికల డిటి ఎం.జగన్నాథం పాల్గొన్నారు.

ఎన్నికలకు టిడిపి శ్రేణులకు సిద్ధం అవ్వాలి

ప్రజాశక్తి-జగ్గంపేట

ఎప్పుడు ఎన్నికలు జరిగిన అందరూ సిద్ధంగా ఉండాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. జగ్గంపేటలోని ఒక ఫంక్షన్ హాల్లో మంగళవారం క్లస్టర్, బూత్ కమిటీ, యూనిట్ ఇన్‌ఛార్జిలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీపై, వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలను వారికి వివరించారు. టిడిపి రాష్ట్ర కార్యాలయం నుంచి ఎలక్షన్ మేనేజ్మెంట్ స్టేట్ కో ఆర్డినేటర్ రాజశేఖర్ రాబిన్ శర్మ టీం జిల్లా కో ఆర్డినేటర్ గోపి హాజరై ఎల్ఇడి స్క్రీన్‌పై ప్రజెంటేషన్ ఇచ్చి పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించారు. అనంతరం బూత్ కమిటీ ఇన్‌ఛార్జిలకు ఐడెంటి కార్డులు అందజేశారు. కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్.అప్పలరాజు, ం మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు పాల్గొన్నారు.

బంధువులకు వృద్ధుని అప్పగింత

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

తాను ఎక్కాల్సిన రైలు రద్దవ్వడంతో ఎటు వెళ్లాలో తెలీక అవస్థలు పడుతున్న వృద్ధుడు వల్లగంటి భద్రం సామర్లకోట రైల్వే పోలీసులు గుర్తించి మంగళవారం కుటుంబికులకు అప్పగించారు. ప్రత్తిపాడు గ్రామానికి చెందిన భద్రం మంగళవారం ఉదయం తన కుమారుడు ఉన్న హైదరాబాద్ వెళ్లేందుకు జన్మభూమి రైలు కోసం సామర్లకోట చేరుకున్నాడు. రైలు రద్దయినట్లు తెలీడంతో స్టేషన్ పరిసర ప్రాంతాల్లోనే ఉండిపోయాడు. వృద్ధుని కొడుకుకు పోలీసులకు సమాచారం ఇచ్చారు. రైల్వే ఎస్ఐ లోవరాజు స్పందించి వృద్ధుని ఆచూకీ గుర్తించి బంధువులకు సమాచారం ఇచ్చారు. బంధువులు రావడంతో వారికి వృద్ధుని అప్పగించారు.

అప్పారావును అభినందిస్తున్న సర్పంచ్ ప్రసాద్, నాయకులు

ఉప సర్పంచ్ అప్పారావుకు పలువురి అభినందన

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఇంజరం పంచాయతీ ఉపసర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన కోరుకొండ అప్పారావును పలువురు అభినందించారు. ఈ సందర్భంగా మంగళవారం పంచాయతీలో సర్పంచ్ ముద్దన శివరామ ప్రసాద్ అధ్యక్షతన పలువురు అప్పారావును ఘనంగా సత్కరించారు. అప్పారావు మాట్లాడుతూ వార్డు సభ్యులు, సర్పంచ్ సహకారంతో పంచాయతీ అభివద్ధికి కషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కోరుకొండ చంటి, పెయ్యల కొండబాబు పాల్గొన్నారు.

జగనన్నతో రాజ్యాంగ స్ఫూర్తి పాలన

ప్రజాశక్తి-జగ్గంపేట

రాజ్యాంగ స్ఫూర్తితో పాలన సిఎం వైఎస్.జగన్‌తోనేఉ సాధ్యమని వైసిపి సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒమ్మి రఘురామ్ అన్నారు. జగ్గంపేట సచివాలయంలో మంగళవారం నిర్వహించిన నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సిఎం జగన్ పేదలకు సంక్షేమ పథకాలు పారదర్శకంగా, అవినీతి రహితంగా అందిస్తున్నారని తెలిపారు. ఉప సర్పంచ్ బండారు రాజా మాట్లాడారు.

ఫిజియోథెరపీని వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ పాఠశాల ఆవరణలో భవిత కేంద్రంలో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీని వికలాంగ బాలల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ జిల్లా కో-ఆర్డినేటర్ చామంతి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఆయన భవిత కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన భవిత కేంద్రంలోని అన్ని విభాగాల రికార్డులను పరిశీలించారు. మండలంలోని ఉపాధ్యాయులు ప్రశస్త యాప్ రిజిస్టర్ చేసుకుని పిల్లలకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం ఫిజియోథెరపీ శిబిరాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో భవిత సిబ్బంది బి.దుర్గా ప్రసాద్‌రెడ్డి, బి.ఆనందరావు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్య పరిరక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం

గర్భిణులు, బాలింతలు, మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక పాత పెద్దాపురంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పౌష్టికాహార మాసోత్సవ సభలో ఆమె మాట్లాడారు. క్రమం తప్పక ప్రతిరోజూ పౌష్టికాహారాన్ని ఉపయోగించాలన్నారు. తక్కువ ఖర్చుతో పౌష్టికాహారాన్ని తయారు చేసుకునే విధానాలపై ఆమె మహిళలకు వివరించారు. గర్భిణులు, బాలింతల ఆరోగ్య పరిరక్షణ కోసం అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అంగన్‌వాడీ కార్యకర్తలు తులసి, స్నేహలత, ఆయాలు కృపామణి, జయ పాల్గొన్నారు.

యానాం వార్తలు

జ్యోతి వెలిగిస్తున్న ఎంఎల్ఎ అశోక్

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది

ప్రజాశక్తి - యానాం

సమాజ అభివవృ విద్య మీదే ఆధారపడి ఉందని, అటువంటి విద్యను బోధించే ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక చిల్డ్రన్ ఆడిటోరియంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయుడు నిరంతరం కృషి చేస్తారన్నారు. ఎవరు ఏరంగంలో రాణించాలన్నా, అది విద్య ద్వారానే సాధ్యమవుతుందన్నారు. అందుకే ఉపాధ్యాయ వృత్తి గొప్పదన్నారు. టీచర్స్ డే సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను ఎంఎల్ఎ గొల్లపల్లి, ఆర్.ఎ.మునుస్వామి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. సభలో ఆర్.ఎ.మునిస్వామి, విద్యాశాఖ అధికారి ప్రవీణ్,సమగ్ర శిక్ష అభియాన్ అధికారి కమిడి ప్రభాకర్ ప్రసంగించారు. తొలుత ఎంఎల్ఎ అశోక్ జ్యోతి ప్రజ్వలన చేసి, సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

రిటైర్డ్ హెచ్‌ఎంకు ఘన సత్కారం

ప్రజాశక్తి - యానాం

లయన్స్ క్లబ్ యానాం పిల్లారాయ ఆధ్వర్యంలో టీచర్స్ డే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుదుచ్చేరి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా 2011లో అవార్డు అందుకున్న, దొమ్మేటి పేట స్కూల్ రిటైర్డ్ హెచ్‌ఎం దంగుడుబియ్యం సత్యనారాయణ, సతీమణి సత్య దంపతులను లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పులవర్తి శ్రీను, సతీష్ చంద్ర, చెక్కల అరుణ్ కుమార్, మూర్తి, గొర్రెల శ్రీను, ఎ.రాజేష్ పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - యానాం

కాకినాడకు చెందిన చిన్నారి కంచమర్తి శివాత్మిక కొంతకాలంగా వెన్నెముక సమస్యతో బాధ పడుతోంది. ఈ విషయం తెలుసుకున్న బిజెపి యానాం అధ్యక్షుడు కనకాల రాజు స్పందించి స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ దృష్టికి తీసుకువచ్చారు. ఎంఎల్ఎ అశోక్ సహాయ సహకారాలతో గొల్లపల్లి అభిమానులు కార్యకర్తలు, ఇతర నాయకులు తమకు తోచిన సహాయాన్ని అందించాలని పిలుపునిచ్చారు. దాతల సహకారంతో సమకూరిన నగదు మొత్తం సుమారు రూ.లక్ష 30 వేలను చిన్నారి కుటుంబ సభ్యులకు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అందజేశారు. చిన్నారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

సిఎంను కలిసిన కాటంశెట్టి రామూర్తి

యానాం : ప్రముఖ వ్యాపారవేత్త, యానాం తెలగా కాపు అభ్యుదయ సంఘం అధ్యక్షులు కాటంశెట్టి రామ్మూర్తి పుదుచ్చేరి సిఎం రంగస్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ యానాం లిక్కర్ అసోసియేషన్ తరపున సిఎం రంగస్వామిని పుదుచ్చేరిలో కలిసినట్లు ఆయన తెలిపారు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ

ప్రజాశక్తి-అమలాపురం

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ ప్రక్రియ పారదర్శకంగా నిబంధనలకు అనుబడి కచ్చితత్వం తో జరుగుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు. మంగళవారం సాయంత్రం అమలాపురం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియకు సంబంధించి క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న సర్వేలు విధివిధానాలను పురోగతి అంశాలను వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ఓటర్లను చేర్చుట ఓటర్ల తొలగింపు, ఓటర్ల వలసలు కు సంబంధించి రాజకీయ పార్టీలు ఇచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి ప్రతివారం ఆయా రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి పురోగతిని రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో 14,89,430 ఓటర్లు ఉండగా ఇందులో 14,86,590 మంది ఓటర్లను సెప్టెంబర్ 3 వరకు జరిగిన సర్వేలో ధ్రువీకరించామన్నారు. 5505 మంది ఆబ్సెంట్ కాగా 5424 మంది ఓటర్లు వలసలు వెళ్ళినట్లుగా గుర్తించడం జరిగిందని 27417 మంది ఓటర్లు మరణించినట్లుగా గుర్తించామని 1873 మంది ఓటర్ల పేర్లు రెండుసార్లు నమోదు అయినట్లుగా గుర్తించడం జరిగిందని తెలిపారు.చనిపోయిన ఓటర్ల తొలగింపు విషయంలో వారి కుటుంబ సభ్యులకు నోటీసులు జారీ చేసి ధ్రువీకరించిన తర్వాత మాత్రమే తొలగింపులు చేపడుతున్నామని.. కొత్త ఓటర్ల చేర్పులు తొలగింపుల విషయంలో ఏవైనా ఫిర్యాదులు ఉంటే ఇఆర్ఒలు, దృష్టికి తీసుకురావాలన్నారు.సెప్టెంబర్ 14 నాటికి నూతన ఓటర్ల చేర్పులు తొలగింపుల ,మార్పుల ప్రక్రియ ఫ్రీజ్ అవుతుందని రానున్న అక్టోబర్ 17 నాటికి ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల చేసిన తర్వాత ఓటర్ల జాబితా అభ్యంతరాలపై ఎక్సర్సైజ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఫారం 6,7,8 లకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 25050 క్లెయిములు అందాయన్నారు. వీటిని ధ్రువీకరించి పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ సిహెచ్.సత్తిబాబు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రెసిడెంట్ కామన ప్రభాకర్ రావు, టిడిపి జిల్లా సెక్రటరీ అల్లాడి స్వామి నాయుడు, అమలాపురం టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఆర్డి ఖాన్, కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు కోటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారెంటీ

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఆనందరావు

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం అమలాపురం టౌన్ లో మంగళవారం నల్లా స్వామి స్వగృహం వద్ద బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి క్లస్టర్ నెంబర్ 5 ఇంచార్జ్ మెట్ల రమణబాబు పాల్గొన్నారు. క్లస్టర్ ఇంచార్జ్, బూత్ కన్వీనర్ లు, యూనిట్ ఇంచార్జ్ లు పాల్గొని భవిష్యత్‌కి గ్యారెంటీ విజయవంతం చేయాలని, బూత్ కన్వీనర్ లు అందరూ ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు ప్రకటించిన మినీ మ్యానిఫెస్టో ను వివరాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. చంద్రబాబు ప్రకటించిన ఆరు పథకాలు గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాడ సోంబాబు, టౌన్ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, జిల్లా అధికార ప్రతినిధి నల్లా స్వామి, యూనిట్ ఇంఛార్జి నల్లా సుబ్బారావు,బూత్ కన్వీనర్లు కేతా లక్ష్మణావు, మట్టపర్తి సాయిబాబు, తిక్కిరెడ్డి త్రినాథ్, రాయపురెడ్డి సూరిబాబు, చిటికిన వెంకటేశ్వరావు, పిండి శ్రీనివాస్, వాకాడ భానుమూర్తి, నూకల లింగయ్య నాయుడు, కాట్రు శ్రీను బాబు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు ఎస్‌సి వెల్ఫేర్ సాయం

అగ్నిప్రమాద బాధితులకు సాయం దృశ్యం

ప్రజాశక్తి-అయినవిల్లి

అయినవిల్లి మండలం వెలవలపల్లి గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైన బాధిత మూడు కుటుంబాలకు మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఎస్‌సి సంక్షేమ సంఘం ఎస్-16 ఆధ్వర్యంలో దుస్తులు, వంట సామగ్రి, కిరాణా మొదలగు నిత్యావసర సరుకులను అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోసంగి బంగారురాజు, జిల్లా ఉపాధ్యక్షులు నేరేడుమిల్లి సత్యనారాయణ ,స్థానిక ఎంపిటిసి సభ్యులు చల్లాబత్తుల సాయి లక్ష్మీ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి వార సునీల్ కుమార్, గుమ్మడి వెంకట్, పరమట నాని, బడుగు వెంకటేష్ వెలువలపల్లి సచివాలయ ఉద్యోగి సురేష్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

7న జోడో యాత్ర విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి -మామిడికుదురు

అమలాపురంలో గడియారం స్తంభం సెంటర్ దగ్గర నుంచి ఈ నెల 7న సాయంత్రం 4 గంటలకు భారత జోడో యాత్ర ప్రారంభం అవుతుందని ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పి.గన్నవరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ సంగీత సత్యనారాయణ కోరారు . మామిడికుదురు లోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గెడ్డం వెంకటేశ్వర రావు అధ్యక్షతన మంగళవారం మండల పార్టీ సమావేశం జరిగింది. పార్టీ యువనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ప్రారంభించి ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా అమలాపురం లో భారత్ జోడో యాత్ర కార్యక్రమం చేపట్టాలని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల ప్రకారం పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశముల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ప్రతి నియోజ వర్గస్థాయిలోనే కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అప్పన శ్రీ రామ కష్ణ, సమన్వయ కమిటీ సభ్యులు నీతిపూడి బాల సత్యనారాయణ, వాకపల్లి రాంబాబు, ఎం రత్నం,మంచాల రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నేత వెంకటేశ్వరరావుకు పరామర్శ

ప్రజాశక్తి-అయినవిల్లి

మండలంలోని పోతుకురు గ్రామం వైస్సార్సీపీ సీనియర్ నాయకుడు కమిడి వెంకటేశ్వరరావు కాలు కండరాలు పట్టేయ్యడంతో తీవ్ర ఇబ్బందులతో బాదపడుతు ఇంటివద్ద విశ్రాంతి తిసుకుంటున్నారు విషయం తెలుసుకొని అయనను అయినవిల్లి జడ్పీటీసీ సభ్యులు గన్నవరపు శ్రీనివాసురావు. పరామర్శించి వెంకటేశ్వరరావు ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకొన్నారు జడ్పీటీసీ శ్రీనువాస్ తోపాటు మేడిశెట్టి శ్రీను, కాశి వీర వెంకట సత్యనారాయణ, కాకిలేటి శ్రీను, పినిపే బుజ్జి, చల్లాబత్తుల శ్రీను, కన్నిడి గిరిబాబు, చోడే వెంకటేశ్వరరావు ఉన్నారు.

IN THE COURT OF THE
5th ADDL. JUNIOR CIVIL JUDGE, KAKINADA
O.S.No.1159 / 2022

Between:
Balla Tatarao ...Plaintiff
and
Matcha Nagabhushanam ...Defendant

Defendant:
Matcha Nagabhushanam, S/o. M.Konda, aged 30 yrs., Tractor Driver, R/o. Ambedkar Street, Satyavada, Gangavaram Mandal, Dr.B.R. Ambedkar Konaseema District.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయావన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**21-09-2023** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

దండంగి రామారావు, అడ్వకేట్
డో.నెం.1-212, తిమ్మాపురం, కాకినాడ
సెల్: 9912619911

IN THE COURT OF HONOURABLE
V ADDL. JUNIOR CIVIL JUDGE AT : RAJAMAHENDRAVARAM
O.S.No.321/2022

Between:
State Bank of india, RASMEC & SARC, Rajahmundry, Rep. by its Manager ...Plaintiff
And
Kokkiri Kavya Sri ...Defendant

SUMMONS

To.
Kokkiri Kavya Sri, D.No.85-9-3, Near Chakradhar Hospital, V.L.Puram, Rajahmundry-533107.

Please take notice that the above plaintiff filed the suit against you for recovery of an amount **Rs.1,06,134/-** together with subsequent interest and other reliefs. The above suit stand posted to **08.09.2023** for your appearance either in person or through a pleader on the above mentioned date in the said court at 10.30 A.M to answer the claim, failing which the matter will be disposed off as per law.

KANDUKURI SRINIVAS
SBI Panel Advocate,
Rajahmahendravaram,
Cell: 9059549017.

NOTICE
IN THE COURT OF THE HON'BLE
PRL. DIST. JUDGE:: GUNTUR
M.V.O.P.No: 1334/2016

Between:
Kesanapalli Lazer . .. Petitioner
And
M.Naga Swamy & Others ... Respondents

To,
R-1: M.Naga Swamy, S/o.Venkateswara Rao, R/o.Door No: 70-19-106, Godarigunta, B.C.Colony, Kakinada (Urban), East Godavari -633003
(Driver of the BUS bearing No:AP 16 TH 1644)

పైనెంబరు లోని పిటీషనర్ తనకు యాక్సిడెంట్ లో తగిలిన గాయములకు నష్టపరిహారము కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు లో 1వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయావన చేయుచున్నందున ఈ వార్తపత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.21-09-2023 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ.గం.10-30 ని.లకు కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:21-09-2023

వై.సాయి ఋషికేష్ రెడ్డి,
పిటీషనరు తరపు అడ్వకేట్,
గుంటూరు.

IN THE COURT OF THE
VIth ADDL. DISTRICT JUDGE, KAKINADA
G.O.P. No.38 / 2023

(IN THE MATTER OF GRANTING PERMISSION FOR SALE OF SHARE OF THE PROPERTY OF MINORS I.E., (1) DASARI HEMANTH SREE SAGAR AND (2) DASARI TINA MANIKYAMBA)

Between:
Dasari Naga Saroja, W/o. Dasari (late) Udaya Bhaskar, aged 34 years, Hindu, Housewife, R/o.D.No.8-3-7, Palavari Street, Gandhi Nagar, Kakinada ...Petitioner
and
Nil ...Resondents

పై నెంబరు పిటిషన్‌లో మైనర్లు అయిన అనగా పిటిషనర్ గారి కుమారుడు దాసరి హేమంత్ శ్రీసాగర్ మరియు కుమార్తె దాసరి టీనా మాణిక్యాంబ అను వారికి పిటిషనర్ అయిన దాసరి నాగ సరోజ గారిని గార్డియన్‌గా నియమించి, సదరు మైనరు కుమారుడు మరియు కుమార్తె చదువు మరియు ఇతర ఖర్చుల నిమిత్తం ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిలో 2/3వ వంతు అమ్ముట కొరకై పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున పైన తెల్పిన గార్డియన్ నియామకం నిమిత్తమై మరియు 2/3వ వంతు ఆస్తిని విక్రయం గూర్చి ఎవరికైనా, ఏ విధమైన ఆక్షేపణలు లేదా అభ్యంతరములు ఉన్న యెడల ది.**20-09-2023** తేదీకి పైన తెల్పిన కోర్టులో ఉదయం **10.30** ని॥లకు హాజరయి ఆక్షేపణలు తెలియజేయవలెను.

SCHEDULE: Previously East Godavari District, Presently Kakinada District, Kakinada Rural Mandal, Previously Kakinada Registrar, Presently Sarpavaram SRO, Vakalapudi Gram Panchayat, Vakalapudi Village, S.No.16/1 - full extent Ac.4.80 cents, out of it on the Eastern side an extent of Ac.0.85 cents, S.No.13/2 - full extent Ac.3.10 cents out of it on the Western side an extent of Ac.1.12½ cents, in total of two items an extent of Ac.1.97½ cents was got devided into house sites, plots as per layout got approved by the Vakalapudi Gram Panchayat as L.P. No.42/85 on its Southern side i.e., on the Southern side of Plot No.3, and extent of **154.11 sq.yds. or 128.85 sq.mtr. of vacant site** within the following measurements and boundaries:
East: 20'0" or 6.09 mtrs. - Road, **West:** 16'6" or 5.02 mtrs. - Others land, **South:** 76'.0" or 23'.16" mtrs - Plot No.3 site, **North:** 76'.0" or 23'.16" mtrs - 100 ft. width ADB Road. Within the above boundaries an extent of **154.11 sq.yds. or 128.85 sq.mtr. of vacant site** with all kinds of easementary rights.

(BY ORDER OF THE HON'BLE COURT)

SUNKAVILLI DORABABU
Advocate, D.No.2-17D-6, Venkat Nagar
Kakinada, Cell: 9848369224